## మంత్రి హరీశ్‌రావును కలిసిన నాయకులు



మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మరికల్, అక్టోబర్ 20: ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పేటజిల్లా టీఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సింగిరెడ్డి పరమేశ్వర్‌మదిగ మట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ మోసం చేసిందన్నారు. దళితులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉందని, వర్గీకరణకు కూడా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని మంత్రిని కోరామన్నారు. అందుకు స్పందించిన మంత్రి అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయం గుర్తు చేశారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దేవరకద్ర మర్కెట్ కమిటీ చైర్మన్ అంజనేయులు, ధన్వాడ సింగిల్ విండో వైస్ చైర్మన్ గండి బాలరాజ్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ రామస్వామి, నాయకులు బాలకృష్ణ, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# సంపద పెంచి.. పంచడమే ధ్యేయం

- కార్యకర్తగా పనిచేస్తా
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- కొత్తపల్లి మండలంలో ముమ్మర ప్రచారం

మద్దూర్ (కొత్తపల్లి)అక్టోబర్ 20: సంపద పెంచి ప్రజలకు పంచాలి .. అనే నినాదంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సమ ప్రాధన్యత ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని పెద్దాపూర్, గొర్లోనిబావి, దుప్పటిగట్టు, కిషన్‌నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను మళ్లీ గెలిపించి ఆశీర్వదిస్తే అందుబాటులో ఉంటూ కార్యకర్తలాగా పనిచేస్తానన్నారు. అలాగే బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రైతు బీమా తరహాలో తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి ఇంటికీ రూ.5లక్షల జీవిత బీమా కల్పిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోనంతో అసరా పెన్షన్లు రూ.2,016 నుంచి 5016, దివ్యాంగులకు రూ.4,016 నుంచి రూ.6,000 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉన్న నేను నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి 20,30 సార్లు వచ్చానన్నారు. గతంలో గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లు , తాగునీటి వసతి లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని ప్రస్తుతం ఆసమస్యలు లేవన్నారు. కాంగ్రెస్ నాయకులు కేవలం ఓట్ల సమయంలో మాత్రమే కనిపిస్తారన్నారు. ఈ సారి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పైనాన్స్ కార్పొ రేషన్ డైరెక్టర్ సలీం, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సి.వెంకటయ్య నాయకులు బాల్‌సింగ్, వీరారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బసిరెడ్డి, మహిపాల్‌గౌడ్, సుల్తాన్, ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కొత్తూరు మండలంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

### సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

కోస్గి రూరల్, అక్టోబర్ 20: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీటీసీ నర్సింహులు ఆధ్వర్యంలో కోస్గి మండలం సర్జాఖాన్‌పేట్‌కు చెందిన 90 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధే గెలిపిస్తుంది



ఎలిగండ్లలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మరికల ,అక్టోబర్ 20 : నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధే ఆయనను తిరిగి భారీ మెజార్టీతో గెలిపిస్తుందని బీఆర్‌ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, హన్మిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎలిగండ్ల, రాకొండ, మాద్వార్, పల్లెగడ్డ, ఇబ్రాహింపట్నం, పుసల్‌పాడ్, పెద్దచింతకుంట, వెంకటాపూర్, గ్రామల్లో వారు ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గతంలో ఏనాయకుడు చేయ్యలేని అభివృద్ధి ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి చేశారన్నారు. మళ్లీ ఆయనను గెలిపిస్తే అభివృద్ధి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, యుత్ అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్, బీసీ విభాగం అధ్యక్షుడు గాదం మల్లేశ్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, ఎలిగండ్ల, రాకొండ ఉప సర్పంచులు మోహన్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..

ధన్వాడ మండలం గున్ముక్ల, ఎంనోనిపల్లి , మంత్రోనిపల్లి, గోటూర్, రాంకిష్టయ్యపల్లి, కొండాపూర్, హన్మన్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్, సునీల్‌రెడ్డి, సచిన్,నారాయణ రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, భగవంత్‌రెడ్డి ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, తిమ్మయ్యగౌడ్,బాలయ్యగౌడ్, నర్సింహ, అంజనేయులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 20: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరిస్తూ బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు శిరీష, రాజేశ్వరీ, మేఘ, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ జగదీష్, బీఆర్‌ఎస్ నాయకులు బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అడుగుతున్న స్వాతిరెడ్డి

## మద్యం బాటిళ్ల సీజ్

కోస్గి, అక్టోబర్ 20 : మండలంలోని మల్‌రెడ్డిపల్లిలో శుక్రవారం దాడు లు నిర్వహించి శ్రీనివాస్ కిరాణ షాప్‌లో అక్రమంగా మద్యం నిలువ ఉంచిన రూ.5,514 విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేసిట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## అగ్ని వీరులకు సన్మానం

దామరగిద్ద, అక్టోబర్ 20: మండల కేంద్రంలో ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన వారిని మిల్కాసింగ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నారం వెంకటప్ప శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు నాగేందర్ శెట్టి, శ్రీకాంత్, బొడ్డెంరాజు, రాజు, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక

నారాయణపేట టౌన్, అక్టోబర్ 20: పట్టణంలోని క్రీడా మైదానంలో శుక్రవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, సెక్రటరీ జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకుఅను బంధంగా ఉండొద్దు

- కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 20: ఎన్నికల విధులకు నియమించిన ఉద్యోగులు పార్టీల అభ్యర్థులకు అనుబంధంగా ఉండరాదని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. పోలింగ్ సందర్భంగా చేపట్టే అన్ని అంశాలను ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రటరీ లోకేష్‌కుమార్ నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్ట ర్లు అశోక్‌కుమార్, మయాంక్ మిట్టల్, ఆర్డీవో రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్‌బూత్‌ల పరిశీలన

నారాయణపేటరూరల్,అక్టోబర్20:పేట మండలంలోని భైరంకొండ గ్రామంలోని పోలింగ్‌బూత్‌ను శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు.గ్రామంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 124 పోలింగ్ కేంద్రం పాత పాఠశాలలో ఉండటంతో వాటిని వెంటనే కూల్చివేసి ఆ స్థానంలో నూతన భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తిచేయాలని లేకుంటే గ్రామ పంచాయతీ భవనంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోలింగ్ కేంద్రానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

## దుర్గాదేవికి ఎమ్మెల్యే దంపతుల పూజలు

మరికల్, అక్టోబర్ 20: దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి దంపతులు మండల కేంద్రంలోని పాతకుర్వ గేరిలో వీరశైవలింగాయాత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ ఆడి మహిళలను ఉత్సాహపరిచారు. అంతకు మందు నేరాడ్‌గాం పీఠధిపతుల ఆశీర్వాదాలను ఎమ్మెల్యే దంపతులు తీసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి, ఎంపీటీసీలు సూజాత, గోపాల్, ఉప సర్పంచ్ శివకుమార్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, హన్మిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు రాజేశ్, రాజేందర్ గౌడ్, బసంత్, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

### సరస్వతి దేవిగా అమ్మవారు...

మరికల్ మండల కేంద్రంలో నెల కొల్పిన అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవీగా దర్శనమిచ్చారు. ఈసందర్భంగా శ్రీవాణీ విద్యా మందిర్ వద్ద చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో వాసవీ మాత ఆలయం దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం మండల నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండల కేంద్రంలోని కోటపక్కవీధిలో గల గంగమ్మ మాత ఆలయంలో శుక్రవారం దుర్గాదేవి భక్తులకు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్,అక్టోబర్20ః పేట మండల పరిధిలోని సింగారం గ్రామం శ్రీగిరి పీఠంపై కొలువైన భవాని మాత ఆలయంలో దేవీనవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆరవరోజు అమ్మవారు సరస్వతిదేవిగా దర్శనమిచ్చింది.కోటకొండలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో చేపడుతున్న అలంకరణలో అమ్మవారు ధనలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అలాగే జాజాపూర్ గ్రామంలోని కాట్రెగెరి,అవుసలిగేరిలోని గజలమ్మ గుడి వద్ద దుర్గామాత ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక అలంకరణలు చేసి,పూజలు చేశారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి